
# మంచి సమరయుడు

## రోగులకు, శ్రమలలో ఉన్నవారికి, నిస్పృహ చెందిన వారికి సేవచేయుట

పిల్లలకు బోధించేవారు C4b పాఠం చదివి అధ్యయనం చేయాలి.




చాలా మంది ఎందుకు పేదరికంలో ఉన్నారు? ఎందుకు చాలా మందికి సమస్యలున్నాయి? ఒక కారణమేమిటంటే అపవిత్రాత్మలు ప్రజల చెవులలో అబద్ధాలు చెప్పడం. పాపం చేయడానికి ఇష్టపడేవారు ఈ అబద్ధాలను నమ్ముతారు. మనం అత్యాశ కలిగి ఉండాలని నైతికంగా దిగజారిపోవాలనీ నమ్మకంగా ఉండకూడదనీ అపవిత్రాత్మలు కోరుతాయి. అయితే మానవులను ఈ పాపాల నుండి మరియు అబద్ధాల నుండి యేసు విడిపించగలడు. ఆయన మన హృదయాలను మార్చి ఉన్నతమైన క్రొత్త కోరికలు గలవారిగానూ, పాపం చేయడానికి ఇష్టపడని వారినిగానూ చేయగలడు.

### 1. మీ హృదయాన్ని మరియు మనసును దేవుని వాక్యంతో సిద్ధపర్చుకొండి :

ఈ పాఠం యొక్క ఉద్దేశం, అవసరతలో ఉన్న వారికి సహాయపడడం. అటువంటి వారిపట్ల నిజమైన ప్రేమను మీలోనూ, మీ సంఘంలోనూ కలిగించమని దేవున్ని ప్రార్థించండి. ఆ ప్రేమ ఫలితమే – మంచి పనులు

**లూకా 10:25–37లో** మంచి సమరయుడు ఆచరణలో ప్రేమనెలా చూపించాడో కనుగొనండి. *(జవాబు: గాయపడిన ప్రయాణీకుని పట్ల జాలిపడి అతనికి సహాయపడడం ద్వారా సమరయుడు ఆచరణాత్మకమైన ప్రేమను చూపించాడు. తమ విశ్వాసాన్ని ఈ విధంగా క్రియలతో చూపించే వారికి నిత్యజీవమిస్తానని యేసు వాగ్దానం చేశాడు).*




ఇదే విధమైన పనులు చేసేవారికి యేసు ఏమి వాగ్దానం చేశాడు. *(జవాబు: లూకా 16:25ను 47వ వచనంతో పోల్చండి)*

**కంఠత వాక్యం :** 1 యోహాను 3:17–18.

### 2. వచ్చే వారం మీ సంఘ సభ్యులు చేయవల్సిన పనుల ప్రణాళిక తయారుచేయండి.

మీ ప్రణాళికను కాగితం మీద వ్రాయండి. ఆరాధన సమయంలో దానిని సంఘంలో ప్రకటించండి. మీ ప్రణాళిక స్పష్టంగాను కచ్చితంగానూ ఉండాలి. చాలా అవసరతలో ఉన్నవారిని గుర్తించి, గలతీ 6:10లో సూచించినట్టుగా వారికి పరిచర్య చేయండి. “కాబట్టి మనకు సమయము దొరికిన కొలది అందరి యెడలను మేలు చేయుదము”.

**3. మీ తోటి పని వారితో కలిసి రాబోయే ఆరాధన సమయం కొరకు కార్యక్రమం తయారుచేయండి.**

సమాజంలో ఎంతో దీనస్థితిలో, బాధాకరమైన పరిస్థితులలో ఉన్నవారి కొరకు ఆరాధనలో **ప్రార్థించండి.**

ఆత్మీయ విజయాలను బట్టి దేవున్ని **స్తుతించండి.** గత వారంలో చేసిన పనుల నివేదికలను, సాక్ష్యాలను అడగండి.

**లూకా 10:25–37లోని కథను వివరించండి.** యేసు చెప్పిన మంచి సమరయుని కథను చెప్పడానికి ఒకరిని ముందుగా సిద్ధపర్చండి. కథను జాగ్రత్తగా విని రెండు విషయాలు గుర్తించమని ముందుగా చెప్పండి.

1) మంచి సమరయుడు ఆచరణలో ప్రేమను చూపిన విధానం.

2) అటువంటి పనులు చేసేవారికి యేసు ఇచ్చిన వాగ్దానం ఏమిటి?

తర్వాత వారు ఏమి గమనించారో చెప్పమని వేర్వేరు వ్యక్తులనడగండి.

**మన హృదయాలను పరీక్షించుకొని, మన పాపాలను ఒప్పుకొని** ప్రభు రాత్రి భోజనాన్ని ఆచరించాలి. **ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి మీరులేదా ఎవరైనా 1 కోరింథి.10:16–17 చదవాలి. తర్వాత క్రీస్తు శరీరంలో మనం దేనిలో పాలుపంచుకొంటామో వివరించండి. దేవుని వాక్యం శరీరం ధరించి మన మధ్య నివసించాడు. ఒకప్పుడు బోయజు బార్లీ పండించిన బెత్లెహేములో జన్మించాడు. “బెత్లెహేం” అంటే “రొట్టెల ఇల్లు” అని అర్థం. మన నిమిత్తం జీవిహారంగా మారడానికి యేసు రక్తమాంసములతో కూడిన శరీరం ధరించింది అక్కడే

**దేవుని వాక్యం అన్వయించడానికి వివిధ పద్ధతులు.**

**మొదటి పద్ధతి : మంచి సమరయుడు** పెద్దలు మరియు పిల్లలు కలిసి లూకా 10:25–37లోని కథను నాటికగా ప్రదర్శించాలి. ప్రయాణికునిపై దాడిచేసి గాయపర్చిన దొంగల పాత్రలను చిన్నపిల్లలు ధరించవచ్చు పెద్ద వారెవరైనా గాడిద వేషం వేయవచ్చు.

**రెండవ పద్ధతి : మిస్టర్ సంప్రదాయం :** ఎవరైనా ఒకరు మిస్టర్ సంప్రదాయం పాత్ర ధరించాలి. “మీరు మంచి సమరయునితో ఏకీభవిస్తారా?” అని అతన్ని ప్రశ్నించండి. మన సమయమంతా యేసు కొరకు ఆత్మలు సంపాదించడంలో వినియోగించాలని అతడు వాదిస్తాడు. సమాజసేవలో సమయం వ్యర్థం చేయొద్దని అంటాడు. అతనికి జవాబివ్వమని సభ్యులను కోరండి వారు సందేహిస్తే, మీరే అతని మాటలకు జవాబివ్వండి. యేసు మనలను ఏమి చేయమని చెప్పాడో వివరించడం ద్వారా అతని తప్పులను సరిచేయండి.

**మూడవ పద్ధతి : గొర్రెలు మరియు మేకలు :** మత్తయి 25:31–46లోని గొర్రెలు మరియు మేకల ఉపమానాన్ని నాటికగా ప్రదర్శించండి.

**కథకుడు :** కథలోని రాజు, గొర్రెలు మరియు మేకలు మాట్లాడని భాగాన్ని చెప్పాలి లేదా చదవాలి.

**రాజు :** రాజు మాట్లాడిన మాటలు చెప్పాలి లేదా చదవాలి.

**గొర్రెలు (చిన్నపిల్లలు) :** ఎవరైనా ఒకరు గొర్రెల మాటలు చెప్పాలి.

**మేకలు (చిన్నపిల్లలు) :** ఎవరైనా ఒకరు మేకలు మాట్లాడిన మాటలు చెప్పాలి.

**నాల్గవ పద్ధతి :** సాతాను దాడిని ఖండించండి. దాని వాదనకు ప్రతివాదన చేయండి.
ఇద్దరు వ్యక్తులు ఈ కవితను చదివే ఏర్పాటు చేయండి.

**మొదటి వ్యక్తి : జీరబోయిన గొంతుతో**

అపవిత్రాత్మలు ద్వేషాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నాయి
ఎంత పగ! మనుషులెన్ని ఫిర్యాదులు చేస్తారు!
వారు అత్యాశతో డబ్బు సంపాదించ ప్రయత్నిస్తారు
స్వార్థంతో కూడిన లాభానికి తమ ఆత్మలను అమ్ముకొంటారు.

**రెండవ వ్యక్తి : సంతోషం మరియు స్థిరత్వం నిండిన స్వరంతో**

అపవిత్రాత్మలు తమ అగ్ని బాణాలను సంధించనీ
    అసూయ అనే విల్లునెక్కుపెట్టనీ
మన కవచం పటిష్టమైంది అది దెబ్బతినదు
    ఎంత తీవ్రమైన దాడినైనా మన విశ్వాసం తట్టుకొంటుంది.

మీ ప్రణాళిక ననుసరించి వారమంతటి కొరకు కార్యక్రమాలు ప్రకటించండి. అవసరతలో ఉన్న వారికి సహాయపడండి. సహాయ మవసరమైన తమ ఇరుగు పొరుగు వారి పేర్లను మరియు స్నేహితుల పేర్లను సభ్యులు చెప్పాలి. వారి కొరకు ఏం చేయాలని కోరుకొంటున్నారో వివరించాలి. తర్వాత ఎవరు ఎప్పుడు ఎక్కడ కలిసి పనిచేయాలో నిర్ణయించుకొండి. స్పష్టమైన, కచ్చితమైన ప్రణాళిక తయారుచేసుకొండి.

ఇద్దరు ముగ్గురు కలిసి ఒక గుంపుగా చేరి ప్రార్థించండి ఒకరికొకరు సహాయపడండి. ప్రణాళికలను నిర్ధారించుకొని ఒకరినొకరు ప్రోత్సహించుకొండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net